# యోహాను వ్రాసిన ప్రకటన గ్రంథము

మహాభక్తుడైన యోహాను పత్మసు ద్వీపంలో బందీగా ఉన్న కాలములో, ప్రభువు సన్నిధిలో ఆత్మవశుడై ఉండగా అతనికి కలిగిన ప్రత్యక్షతలే ఈ గ్రంథం. క్రొత్త నిబంధనలో ఈ ప్రకటన గ్రంథము ఒక్కటే ప్రవచనాత్మక గ్రంథం. ఈ పుస్తకంలో రెండు మూడు అధ్యాయములలో ఏడు సంఘములకు లేఖలు వ్రాయబడ్డాయి. తదుపరి అధ్యాయములలో క్రీస్తు రెండవ రాకడకు ముందు, క్రీస్తు రెండవ రాకడ సమయంలో, క్రీస్తు రెండవ రాకడ తరువాత జరగబోవు సంఘటలను మనము ఈ గ్రంథంలో చూడగలము. క్రీస్తు రెండవ రాకడ కొరకు సంఘము సిద్ధపడుటకు అవసరమైన హెచ్చరికలు, సంఘము ఎత్తబడిన తరువాత సంఘమునకు దేవుడు అనుగ్రహించబోయే మహిమలను భక్తుడు ఈ ప్రవచనాత్మక గ్రంథములో వివరించాడు. క్రీస్తు సువార్తకు అవిధేయులైన వారికి సంభవించబోయే శిక్షలను ఈ గ్రంథములో స్పష్టముగా వివరించేను. ఈ గ్రంథమును క్రీ॥శ॥ 95–96 సం॥ల మధ్యకాలములో వ్రాసియుండవచ్చును.

**యోహాను వ్రాసిన ప్రకటన గ్రంథము–అనుక్రమణిక**

| అధ్యా. వచ | పాఠ్య సారాంశము |
|---|---|
| 1:1–8 | ఉపోద్ఘాతము–శుభవచనములు |
| 1:9–20 | మనుష్యకుమారుని దర్శనము |
| 2:1–7 | ఎఫెసు సంఘమునకు వ్రాసిన లేఖ |
| 2:8–11 | స్ముర్న సంఘమునకు వ్రాసిన లేఖ |
| 2:12–17 | పెర్గము సంఘమునకు వ్రాసిన లేఖ |
| 2:18–28 | తుయతైర సంఘమునకు వ్రాసిన లేఖ |
| 3:1–6 | సార్దీస్ సంఘమునకు వ్రాసిన లేఖ |
| 3:7–13 | ఫిలదెల్ఫియ సంఘమునకు వ్రాసిన లేఖ |
| 3:14–22 | లవొదికయ సంఘమునకు వ్రాసిన లేఖ |
| 4:1–11 | పరలోకదర్శనము |
| 5:1–14 | దేవుని గొఱ్ఱెపిల్ల దర్శనము |
| 6:1–17 | ముద్రలు విప్పబడుట |
| 7:1–8 | ఒకలక్ష నలువది నాలుగు వేలమంది ముద్ర |
| 7:9–17 | పరలోకములో విమోచింపబడిన వారి దర్శనము |
| 8:1–13 | ఏడు బూరలు–మొదటి నాలుగు బూరల శబ్దము |
| 9:1–21 | ఐదవ–ఆరవ బూరల శబ్దము |
| 10:1–11 | బలిష్ఠుడైన దూత చిన్నపుస్తకము |
| 11:1–13 | ఇద్దరు సాక్షులు |
| 11:14–19 | ఏడవ బూర |

| | |
|---|---|
| 12:1-17 | స్త్రీ యొక్కయు, ఘటసర్పము యొక్కయు దర్శనము |
| 13:1-17 | మృగములు యొక్క దర్శనము |
| 14:1-5 | గొఱ్ఱెపిల్లయు, విమోచింపబడిన వారి దర్శనము |
| 14:6-13 | ముగ్గురు దూతలు దర్శనము |
| 14:14-20 | కోతకాలము-సర్వలోకము యొక్క కోత |
| 15:1-8 | ఏడు తెగుళ్ళు చేతపట్టుకొనియున్న ఏడుగురు దూతలు దర్శనము |
| 16:1-19 | దేవునికోపముతో నిండిన ఏడుపాత్రలు |
| 17:1-18 | మహావేశ్యయొక్కయు, క్రూరమృగము యొక్కయు దర్శనము |
| 18:1-18 | మహాబబులోను కూలిపోవుట |
| 19:1-10 | పరలోకమందు జయము-గొఱ్ఱెపిల్ల వివాహమహోత్సవము |
| 19:11-16 | జయవీరుడైన క్రీస్తు |
| 19:17-21 | ఆయన శత్రువులు యొక్క నాశనము |
| 20:1-6 | వెయేండ్ల వరకు సాతాను బందీలుపబడుట |
| 20:7-10 | సాతాను విడుదల-కడవరియుద్ధము |
| 20:11-15 | మృతులందరు లేచుట-కడవరితీర్పు |
| 21:1-8 | క్రొత్త ఆకాశము-క్రొత్త భూమి |
| 21:9-27 | పరలోక యెరూషలేము |
| 22:1-17 | జీవజలముల నది యొక్కయు జీవవృక్షము యొక్కయు దర్శనము |
| 22:18-21 | యోహాను సాక్ష్యము-ముగింపు |

---------------------------------------------------------------

# ప్రకటన గ్రంథము 1వ అధ్యాయము

### ఉపోద్ఘాతము – శుభాభివచనములు

యేసుక్రీస్తు తన దాసులకు కనుపరచుటకు దేవుడాయనకు అనుగ్రహించిన ప్రత్యక్షత. ఈ సంగతులు
త్వరలో సంభవింపనైయున్నవి ఆయన తన దూత ద్వారా వర్తమానము పంపి తన దాసుడైన యోహానుకు
వాటిని సూచించెను. 2 అతడు దేవుని వాక్యమును గూర్చియు యేసుక్రీస్తు సాక్ష్యమును గూర్చియు తాను
చూచినంత మట్టుకు సాక్ష్యమిచ్చెను. 3 సమయము సమీపించినది గనుక ఈ ప్రవచన వాక్యములు
చదువువాడును, వాటిని విని ఇందులో వ్రాయబడిన సంగతులను గైకొనువారును ధన్యులు.

4 యోహాను ఆసియలో ఉన్న ఏడు సంఘములకు శుభమని చెప్పి వ్రాయునది– వర్తమాన భూత
భవిష్యత్కాలములలో ఉన్నవాని నుండియు, ఆయన సింహాసనము ఎదుటనున్న ఏడు ఆత్మల నుండియు, 5
నమ్మకమైన సాక్షియు, మృతులలో నుండిఆదిసంభూతుడుగా లేచినవాడును, భూపతులకు అధిపతియునైన
యేసుక్రీస్తు నుండియు, కృపాసమాధానములు మీకు కలుగును గాక. 6 మనలను ప్రేమించుచు తన రక్తము
వలన మన పాపముల నుండిమనలను విడిపించిన వానికి మహిమయు ప్రభావమును యుగయుగములు
కలుగును గాక, ఆమేన్. ఆయన మనలను తన తండ్రియగు దేవునికి ఒక రాజ్యముగాను యాజకులనుగాను
చేసెను. 7 ఇదిగో ఆయన మేఘారూఢుడై వచ్చుచున్నాడు ప్రతి నేత్రము ఆయనను చూచును, ఆయనను
పొడిచిన వారును చూచెదరు, భూజనులందరు ఆయనను చూచి రొమ్ము కొట్టుకొందురు అవును, ఆమేన్. 8
"అల్ఫాయు ఓమెగయు నేనే, వర్తమాన భూత భవిషత్కాలములలో ఉండువాడను నేనే" అని సర్వాధికారియు
దేవుడునగు ప్రభువు సెలవిచ్చుచున్నాడు.

### మనుష్య కుమారుని దర్శనము

9 మీ సహోదరుడను, యేసును బట్టి కలుగు శ్రమలోను రాజ్యములోను సహవానములోను
పాలివాడనునైన యోహానను నేను దేవుని వాక్యము నిమిత్తమును యేసును గూర్చిన సాక్ష్యము నిమిత్తమును
పత్మాసు ద్వీపమున పరవాసినైతిని. 10 ప్రభువు దినమందు ఆత్మ వశుడనై యుండగా బూర ధ్వని వంటి
గొప్పస్వరము 11 "నీవు చూచుచున్నది పుస్తకములో వ్రాసి, ఎఫెసు, స్ముర్న, పెర్గము, తుయతైర, సార్దీస్,
ఫిలదెల్ఫియ, లవొదికయ అను ఏడు సంఘములకు పంపుము" అని చెప్పుట నా వెనుక వింటిని. 12 ఇది
వినగా నాతో మాటలాడుచున్న స్వరమేమిటో అని చూడ తిరిగితిని. 13 తిరుగగా ఏడు సువర్ణ
ద్వీపస్తంభములను, ఆ ద్వీపస్తంభముల మధ్యను మనుష్య కుమారుని పోలిన యొకనిని చూచితిని. ఆయన తన
పాదముల మట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని రొమ్మునకు బంగారు దట్టి కట్టుకొనియుండెను. 14
ఆయన తలయు తలవెంట్రుకలును తెల్లని ఉన్నిని పోలినవై హిమమంత ధవళముగా ఉండెను. ఆయన
నేత్రములు అగ్ని జ్వాలలవలె ఉండెను. 15 ఆయన పాదములు కొలిమిలో పుటము వేయబడిమెరయుచున్న
అపరంజితో సమానమైయుండెను ఆయన కంఠస్వరము విస్తారమైన జలప్రవాహముల ధ్వని వలె ఉండెను. 16
ఆయన తన కుడిచేత ఏడు నక్షత్రములు పట్టుకొని యుండెను ఆయన నోటి నుండిరెండంచులు గల
వాడియైన ఖడ్గమొకటి బయలు వెడలుచుండెను ఆయన ముఖము మహాతేజస్సుతో ప్రకాశించుచున్న సూర్యుని

వలె ఉండెను. 17 నేనాయనను చూడగానే చచ్చిన వానివలె ఆయన పాదములు యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నా మీద ఉంచి నాతో ఇట్లనెను భయపడకుము 18 నేను మొదటివాడను కడపటివాడను జీవించువాడను మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగములు సజీవుడనై యున్నాను. మరియు మరణముయొక్కయు పాతాళలోకము యొక్కయు తాళచెవులు నా స్వాధీనములో ఉన్నవి. 19 కాగా నీవు చూచినవాటిని, ఉన్నవాటిని, వీటివెంట కలుగబోవు వాటిని, 20 అనగా నా కుడిచేతిలో నీవు చూచిన ఏడు నక్షత్రములను గూర్చిన మర్మమును , ఆ ఏడు సువర్ణ దీపస్తంభములు సంగతియు వ్రాయుము. ఆ ఏడు నక్షత్రములు ఏడు సంఘములకు దూతలు. ఆ ఏడు దీపస్తంభములు ఏడు సంఘములు.